జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 12-5-2025 పేజీలు : 5



4

- తడిసిన ధాన్యంలో ఉప్పు నీళ్ళు చల్లాలి..
- రంగు మారినా, తడిసిన ధాన్యాన్ని కొంటాం..
- కేంద్రాల్లో అందుబాటులో టార్పాలిన్ కవర్లు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

## రైతన్నలు అధైర్యపడవద్దు.. అండగా ఉంటా




## పంచాయతీ ఎన్నికలపై అయోమయం

సిరిసిల్ల : స్థానిక పోరు ఇప్పట్లో రానంటున్నాయ్.. ఒకవైపు ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సర్వం సన్నద్ధమైన సామాజికవర్గాల రిజర్వేషన్లు బ్రేక్ వేస్తున్నాయి. ప్రధానంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పంచాయతీ తేలే వరకు స్థానిక ఎన్నికలు జరిగే సంకేతాలు కనిపించడం లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎన్నికలను ఊరిస్తూ వాయిదాలు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన కూడా చేపట్టే అవకాశాలు ఉండడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే అని అభిప్రాయంతో ఆశావహులు నిరాశ చెందుతున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచేందుకు సవరణ కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించారు. సవరణ కావాలంటే పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయాల్సి ఉంటుంది. కేంద్రం ఈ ప్రక్రియ ఇంకా మొదలు పెట్టకపోయినా రాష్ట్ర ప్రభుత్వం జూలైలో ఎన్నికలంటూ ఆశలు కల్పిస్తున్నారు. దీంతో ఎలక్షన్ల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు అయోమయంలో పడ్డారు. 2024జనవరి నెలలో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలపై ఇప్పటికీ గందరగోళ పరిస్థితి వీడటం లేదు. ప్రస్తుత రిజర్వేషన్ల పరిస్థితుల్లో మరో ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపల్, జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమే అంటూ అధికారులు ఆశావహులు ఉన్నారు. అధికార యంత్రాంగం ఓటర్ జాబితాతో పాటు ఇతర ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ గుర్తులతో పాటు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచారు. కానీ ఆశావహులకు ఎదురుచూపులు మాత్రం తప్పడం లేదు.

---

## ఎంసెట్ 2025 ఫలితాలలో “అల్ఫోర్స్” చారిత్రత్మక విజయం




**కరీంనగర్ బ్యూరో, మే 11, (ప్రజాజ్యోతి)**

ఆదివారం ప్రకటించబడిన ఎంసెట్- 2025 ఇంజనీరింగ్, అగ్రీకల్చర్,ఫార్మసి ఫలితాలలో మా “అల్ఫోర్స్” విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడరు .బి. వర్షిత్ 203 అదిబా పిర్ధోజ్ 206, యమ్. ప్రణిత్ 250, కె. మనోజ్ కుమార్ 286, బి.శ్రీనిత్య 296, జి.కౌషల్ ప్రియ 339, జి.రిషత 438, జె. అనుష447, కె. అర్చన 485, ఎం డి.అబ్దుల్ జిషాన్ 551, సి.హెచ్. శ్రీనిది 567, కె. వీరేంద్ర ప్రసాద్ 572, యమ్. రోహిత్ రెడ్డి 606, అబుఉమేర్ 614, హాస్న మహవిష్ 639, పి. శ్రీనిత్యరెడ్డి 704, కె.శ్రీరామ్ చరణ్ 732, కె. హాసిని 735, రాంసకోరిన్ 738 డి. సుమఘ్నయ 752, ఎల్. శరణ్య 762, జి. సింధు 763, బి.అభిజ్ఞ 801, జె. వామిక 807, వి. అక్షయ్ 831, డి.హరిశంకర్ 838, బి.భువనకృతి 839, ఏ.శశిప్రితమ్ 853, కె.సాయిశ్రేయాన్స్ రెడ్డి 908, వి. హృషికేష్ 920, మహ్మద్ సప్రోజ్ 927, కె.గాయత్రి 992, ఏ. శ్రీ నిజరెడ్డి 997 వ ర్యాంకు సాధించారన్నారు.33 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 72 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 105 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 192 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భరముగా తెలియజేయుచున్నాను. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం”అల్ఫోర్స్”కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయుచున్నామన్నారు. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటి (మెయిన్) ఫలితాలలో కూడ “అల్ఫోర్స్” చారిత్రాత్మక విజయం సాదించింది. 461 మంది విద్యార్థులు ఐఐటి (అడ్వాన్స్) కు అర్హత సాదించడం “అల్ఫోర్స్” మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల “అల్ఫోర్స్” ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగు తుందన్నారు. రాబోయే ఐఐటి (అడ్వాన్స్) నీట్ ఫలితాలలో కూడ “అల్ఫోర్స్” మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. ఎంసెట్-2025 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా “అల్ఫోర్స్” చిన్నారులను వారి తల్లిదండ్రులను నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నానని, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నామన్నారు.



# స్పోర్ట్స్ టీ షర్టుల పంపిణీ



**చొప్పదండి, మే 11(ప్రజా జ్యోతి):**
చొప్పదండిలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో ఆడుతున్న క్రీడాకారులకు మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ టీ షర్టులను పంపిణీ చేశారు. చొప్పదండి ప్రీమియర్ లీగ్ సీజన్- 4 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా 9వ వార్డు క్రీడాకారులకు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 9వ వార్డు నాయకులు, క్రీడాకారులు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉద్యోగమేళా

**చొప్పదండి, మే 11 (ప్రజా జ్యోతి):**
ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈనెల 14న చొప్పదండిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఉద్యోగమేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024, 2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న ఎంపీసీ, సి ఇ సి, బైపిసి, ఒకేషనల్ కోర్సు ల్లో 750 వరకు పైన మార్కులు సాధించి ఉండాలన్నారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగంతో పాటు డిగ్రీ చదివే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు ఎస్ఎస్సి, ఇంటర్, ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తెచ్చుకోవాలని సూచించారు.

## సకలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

**కొనరావుపేట: మే.11(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి చివరికి రేషన్ బియ్యం కూడా సకలంలో పంపిణీ చేయడం లేదని బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా రేషన్ బియ్యం ప్రతి నెల 15వ తారీకు వరకు రేషన్ బియ్యం పంపిణీ ముగియనుండగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో పదవ తారీకు వరకు రేషన్ దుకాణాలలో బియ్యం సరఫరా చేయడం లేదని అన్నారు సన్న బియ్యం కావాలని ఏ రోజు అడగలేదని కనీసం దొడ్డు బియ్యం అయినా నిరుపేద కుటుంబాలకు సకలంలో రేషన్ బియ్యం అందించాలని లేదంటే నిరుపేద కుటుంబాల ఆకలి గోసా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని మాట్లాడారు ఇందులో బిజెపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు దేవరాజు సుధాకర్ బొల్లారం తిరుపతి దడిగే గంగయ్య రాజేష్ మైపాల్ విజయ్ వేణు బాలయ్య శ్రీరాములు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలిని మరమర్శించిన పిసిసి సభ్యులు ప్రతి కృష్ణారెడ్డి

**ఇల్లందకుంట,మే11( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కోడం రజిత ప్రమాదవశాత్తు కాలు విరుగగా పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి పాత్తర్లపల్లి కి వెళ్లి రజితను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.. త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.. వారి వెంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..



# తోటి విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

**కొనరావుపేట:మే.11(ప్రజా జ్యోతి):**
మండలం లోని సుద్దాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదివిన 2004 - 05 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తన తోటి విద్యార్థిని పల్లిమక్త గ్రామానికి చెందిన మామిడి కవిత, భర్త మామిడి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకు ఇద్దరు కుమార్తెలు గ్రీష్మ ప్రియ, సాయి దీక్షిత ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇద్దరు కుమార్తెలను చదివించడానికి ఇబ్బందులు పడుతున్నారని, తెలుసుకొని తోటి విద్యార్థులు 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తన కుమార్తెలు చదువులో ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో మంచి ఉన్నత పదవులు పొందాలని, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తోటి విద్యార్థులు ఎవరు ఇబ్బందుల్లో ఉన్న వారికి స్నేహితులుగా అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.






# వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు

**చొప్పదండి, మే 11 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా క్లబ్ ఫౌండర్ గుర్రం సంజీవరెడ్డి,హెచ్ఎంవైద్యులరాజిరెడ్డి,అధ్యక్షుడిగాతాటిపల్లిఅంజయ్య, పాద్యక్షులుగాయెలిగేటి సురేష్, మల్లేశం ప్రధాన కార్యదర్శిగా దండె లింగన్న, జాయింట్ సెక్రటరీగా దండె సత్యానందం,తిరుపతి,రమేష్,కోశాధికారిగా దూస రాము ప్రచార కార్యదర్శిగా కిషన్ కార్యవర్గ సభ్యులుగా పిట్టల లచ్చన్న, దుంపేటి వెంకటేశం, కాసం శ్రీనివాస్, మంచికట్ల విఠల్, సంబోజి రాజేష్, తొడుపునూరి లక్ష్మయ్య, చంద్రారెడ్డి, యామ పోచమల్లయ్య, యెన్నం లహరి,బొల్లం సాంబమూర్తి, యెలిగేటి నాగరాజు,ముఖ్య సలహాదారులుగా గుర్రంహన్మంతరెడ్డి గుర్రం మల్లారెడ్డికొల్లూరిఆనందం,వద్దూరిలచ్చయ్య,పెరుమండ్లగంగయ్య సామల రాజు,చీకట్ల కుమార్ ఎన్నికైనారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**జమ్మికుంట, మే11( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, మృతుల కుటుంబాలను, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న- సదానందం ఆదివారం పరామర్శించారు.. బోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న చిత్రపటాలకు పూలమాలవేసి, నివాళులు అర్పించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ, బోగ రాములు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, కోడెపాక దుర్గ ప్రసన్న అతి చిన్న వయసులోనే కరెంట్ షాక్ కు గురై మృతి చెందడం చాలా బాధాకరమని, ఆ కుటుంబాలకు తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, మ్యాకమల్ల అశోక్, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజ రెడ్డి, ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని, తాళ్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వారికి సప్త హారతులు,వేద మంత్రపుష్పములు,చతుర్వేద అవదార్యములు

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు-భక్తులకు అన్ని వసతులు కల్పించిన ఆలయ కమిటీ**



**ధర్మపురి (మే 11)ప్రజా జ్యోతి :**
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ధర్మపురి నందు జరుగుచున్న శ్రీ నరసింహ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన ఆదివారం రోజున శ్రీ నృసింహ జయంతి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుండి వేద పండితులు, పురోహితులు,ఆలయ అర్చకులచే శ్రీ స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త ,కల్పోక్త న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో, మాన్యసూక్తంతో,రుద్రాభిషేకం పూజలు పంచోపనిషత్తులతో శ్రీ స్వామివారికి అభిషేకము,విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సప్త హారతులు,వేద మంత్రపుష్పములు,చతుర్వేద అవదార్యములు జరిపారు.సాయంత్రం 6 గంటలకు శ్రీస్వామి వారి స్తంబోద్భవ కాలము విశేష పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణాధికారిసంకటాల శ్రీనివాస్,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ధర్మకర్తలు, ధర్మపురి బ్రాహ్మణోత్తములు,వేద పండితులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దామోదర రాజనరసింహను సన్మానించిన కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధిః** ఆదివారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వగృహం ఇందిరా భవన్ లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ%శీ%, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లె నర్సయ్య, యువజన కాంగ్రెస్ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు చిట్యాల సందీప్,, మోహన్ రావు పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాజర్ల రాజయ్య తదితరులు ఉన్నారు.

# ముగ్గురుపేద యువతుల పెళ్ళిళ్ళకి సత్యసాయి సేవ సమితి చేయూత



**జగిత్యాల, మే11,ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణంలోని సత్య సాయి సేవ సమితి వారిచే ముగ్గురు పేదల పెళ్లికి చేయూత అందించారు వివరల్లోకి వెళ్లితేజగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన "పేరూరి నాగభూషణం - శంకరమ్మ" గారి కూతురు "శ్రీ చందన"కు అలాగేలక్షెట్టిపేట మండలం దౌడపల్లి గ్రామానికి చెందిన "గుగ్గిల్ల సతీష్ చారి - సత్యవ్వ" గారి కూతురు "శివప్రియ"కు కరీంనగర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన "అంకం సంధ్యారాణి - కీ.శే. శ్రీనివాస్" గారి కూతురు "సోనీ"లకువీరి ముగ్గురు పేద యువతిల వివాహం నిశ్చయం అయ్యింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు జగిత్యాల సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, జగిత్యాల సత్య సాయి సమితి వారు స్పందించి సహాయం చేయడం జరిగింది అని అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవాసమితి,జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు కొత్త ప్రతాప్ - సంధ్యారాణి ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు మొత్తం 45,000 రూపాయల విలువ గల (ఒక్కొక్కరికి 15,000 రూపాయల విలువ) బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25 కేజీ ల బియ్యం ను ఒక్కొక్కరికి ఆదివారం రోజున అందచేశారు. భక్తులు కొత్త ప్రతాప్ - సంధ్యారాణి వారి 50 వ పెళ్లిరోజు జరుపుకుంటున్న (గోల్డెన్ జూబిలీ) ఈ సంవత్సరంలో 9 మంది బీద అమ్మాయిల పెళ్ళిలకి సహకరించడానికి ముందుకు వచ్చారు, ఇలాంటి గొప్ప సంకల్పాన్ని చేసుకొని పేదలకు అండగా నిలుస్తున్న వీరిని సంస్థ తరపున స్వామివారి చిరు కానుకతో సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ , నలమాస్ రాజశేఖర్, మరియు మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ , బట్టు శ్రీలత, జిల్లా లక్ష్మి, పూటూరి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ముంబాయిలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ కు ఘన సన్మానం



**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధిః** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు, పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆదివారం ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల పట్టణ పరిసర గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా నిలవడం సంతోషదాయకమని అన్నారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4,250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ప్రశంసించారు. ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి, ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్, ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్, ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్, నల్ల రాజు, కోశాధికారి భాస రాజ్ కుమార్, అల్లే అశోక్, ఆడెపు రాజు, అవధూత ప్రకాష్, రాంపల్లి మహేష్, కటకం వినోద్, అందె లక్ష్మీరాజం, గోనె ప్రతాప్, గుద్దేటి నారాయణ, గుద్దేటి గణేష్, పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో అపూర్వ సమ్మేళనం



**గోదావరిఖని , మే 11 (ప్రజా జ్యోతి) :** వారువదేళ్లుకలిసి10వతరగతివరకుచదువుకున్నారు.ఆడుకున్నారు.తర్వాత పై చదువులకోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళారు.వివాహాలు చేసుకొని జీవితంలో స్థిరపడ్డారు.25ఏళ్ల తర్వాత మళ్ళీ కలుసుకున్నారు గోదావరిఖని మంజీరా హై స్కూల్ 1999 –2000 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు.ఆదివారం గోదావరిఖని లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.ఒకరికి ఒకరు వివరాలుఅడిగి విద్యార్థులునేర్పినఉపాధ్యాయులురామ్‌రెడ్డి,పూర్మసత్యనారాయణ,అజయుద్దీన్,వెంకటలక్ష్మి,పిట్టల రవీందర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శనిగరపు కృష్ణ,విజయ,మాట్ల భాను కృష్ణ,నీరటి రమేష్,శోభారాణి,శనిగరపు సతీష్ పాల్గొన్నారు.


# వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి నివాసంలో తనతో పాటు ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కలిసిన పేట భాస్కర్ ఎస్సీ వర్గీకరణ అంశంలో మొదటి నుండి అండగా వుండి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన మంత్రి దామోదర రాజనర్సింహకు ఈ సందర్భంగా పేట భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుట్ల బస్ స్టాండ్ నేమ్ బోర్డు ఉర్దూలో ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ

**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల బస్ స్టాండ్ నేమ్ బోర్డు మరియు ప్లాట్ ఫాం సైన్ బోర్డ్ ల పేర్లను ఉర్దూలో ఏర్పాటు చేయాలని కోరుట్ల పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మొహమ్మద్ ఆరిఫ్ 2023 ఆగస్ట్ నెలలో తెలంగాణా మైనార్టీస్ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన మైనార్టీస్ కమిషన్ అధికారులు కోరుట్ల బస్ స్టాండ్ పేరు మరియు ప్లాట్ ఫాం సైన్ బోర్డ్ ల పేర్లను ఉర్దూలో ఏర్పాటు చేయాలని కోరుట్ల డిపో మేనేజర్ కు ఉత్తర్వులు జారీ చేసినట్లు మొహమ్మద్ ఆరిఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



TELANGANA MINORITIES COMMISSION
A statutory Body constituted under Act,1998 (Act 31 of 1998)
G.O.M.S. No.3, Minorities Welfare (Estt.II) Department, dated 22-08-2014.
HMWSSB, REAR BLOCK, 4th FLOOR, KHAIRTABAD, HYDERABAD – 500004

Letter No.239/TMC-II(C)/2025 Dated:07.05.2025

To
The Depot Manager,
Telangana Road Transport Corporation,
Korutla, Distrist Jagtial,
Telangana – 505326.(w.e.)

Sir,

Sub: TMC – Requesting to the RTC Depot Manager, Korutla Dist., Jagtial to install the Sign Boards, Bus Stand Name and Platform Sign Boards in Urdu Language - Request – Regarding.

Ref: 1. From the Petitioner Sri Mohammed Arif, Social and RTI Activist,

2.Memo No.9335/Official Language/2016, dt:24.02.2025, GAD (Official Language) Department

***

I am to enclose herewith a copy of the references cited along with its enclosures. The Petitioner Sri Mohammed Arif, Social and RTI Activist, R/o Korutla, Dist: Jagtial (TG) in his petition has stated that Telangana Road Transport Department installed the Urdu sign boards in the Korutla Bus stand through Regional Manager order dated 09th August' 2023. The Community people was very happy to read the Urdu sign boards, the bus platform numbers and bus route names and it was facilitated to read the bus route names and board the busses. A few days ago the official of RTC Depot Manager, Korutla Officials removed the Urdu sign boards in the bus stop platform. This action lead to the Muslim community in confusion that some Muslim passenger are boarding wrong route busses. The Muslim community condemning the negligence of the Depot Manager of Korutla for installing the Urdu sign boards in the RTC bus stand.

2. I, therefore, request you to take necessary action as per the request of the Petitioner to display and install the sign boards, bus stop platform numbers in Telugu, Urdu languages and as per the instructions issued in the reference 2nd cited and also to furnish action taken report in the matter immediately to the Telangana Minorities Commission.

Yours faithfully
For SECRETARY

Copy to:
Sri Mohammed Arif, Social and RTI Activist,

## రైతన్నలు అధైర్యపడవద్దు.. అండగా ఉంటా

**తడిసిన ధాన్యంలో ఉప్పు నీళ్ళు చల్లాలి..**

**రంగు మారినా, తడిసిన ధాన్యాన్ని కొంటాం..**

**కేంద్రాల్లో అందుబాటులో టార్పాలిన్ కవర్లు..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 11:**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు. తడిసిన దాన్యంపై ఉప్పు నీళ్లు చల్లితే ధాన్యం రంగు మారకుండా, గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని, రైతులు ఈ చిట్కా పాటించాలని కోరారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందని అన్నారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని, తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని, ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు అదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు, మాజీ చైర్మన్ జడల సురేందర్, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, అమ్రేశ్, పాగాల శ్రీకాంత్, మసూద్, నదీం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన మానస కి సన్మానం

**జమ్మికుంట, మే11( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లికి చెందిన భక్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా ఆమెను ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు... ఈ సందర్భంగా బత్తుల మానస కు ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఫోన్ లో భోపాల్ నుంచి మానస కు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, బైరి సత్యం, బాలు, మనోజ్,సత్యరాజ్ పాల్గొన్నారు.



## అధైర్యపడోద్దు ప్రజల రక్షణ కోసమే పోలీసులు పలు గ్రామాల్లో పోలీసుల కవాతు






**చిగురుమామిడి మే 11(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు సుందరగిరి తదితర గ్రామాలలో ఆదివారం తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరా తీసి,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ భారత్- పాకిస్థాన్ సరిహద్దులో జరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రజలలో అభద్రతా భావం తొలగించి,విశ్వాసం నింపడానికి పోలీసుల కవాతు నిర్వహించడం జరిగిందని,తమ గ్రామాలలో ఎవరైనా అనుమానితులు,అపరిచితులుకనబడినట్లు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో కుల మతాలకతీతంగా దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా ఏకతాటిపై నిలవాలని అన్నారు. ప్రజలు ఎవరు అధర్య పడవద్దని,ప్రజల రక్షణ కొరకే పోలీసులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలు అప్రమత్తమై తీసుకోవలసిన పలు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. రోడ్డుపై వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేశారు. గ్రామాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాస్ యాదవ్,ఎల్ఎండి ఎస్ఐ వివేక్,గన్నేరువరం ఎస్ఐ నరేందర్, ట్రైని ఎస్సైలు జగదీశ్వర్,అరుణ్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి వివాహానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువతి

**- సంతోష్ అనే యువకుడికి తీవ్ర గాయాలు- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ సదన్ కుమార్..**





**చిగురుమామిడి మే 11(ప్రజా జ్యోతి):**
స్నేహితురాలి వివాహానికి వచ్చిన ఓ యువతి కారు ఢీకొన్న ఘటనలో నిండు ప్రాణాన్ని కోల్పోయిన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఆదివారం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా జాబుదాపూర్ కు చెందిన మౌనిక(23) అనే యువతి సుందరగిరిలో జరిగిన తన స్నేహితురాలి వివాహానికి స్నేహితులతో కలిసి వచ్చారు. మౌనిక తన స్నేహితుడు సంతోష్ తో కలిసి సాయంత్రం నాలుగు గంటల సమయంలో సుందరగిరిలోని ఫంక్షన్ హాల్ ముందు రోడ్డు పక్కన బస్ కోసం చూస్తుండగా హుస్నాబాద్ లోని ఓ వివాహానికి హాజరై తిరిగి కారులో కరీంనగర్ కు తన కుటుంబ సభ్యులతో వెళ్తున్న తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంకు చెందిన శ్రీధర్ అనే వ్యక్తి అతివేగంగా వచ్చి వారిద్దరిని ఢీ కొట్టారు. ఈ సంఘటనలో మౌనిక తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా,సంతోష్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, చిగురుమామిడి ఎస్సై సందబోయిన శ్రీనివాస్ యాదవ్, ట్రైని ఎస్సై జగదీశ్వర్ అక్కడికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అక్కడ ఉన్నవారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజునుజ్జయింది. పూర్తి నిర్లక్ష్యంగా కారును అతివేగంతో నడిపిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-ఐఏఎస్ అధికారికి బాల్య మిత్రుల ఘన సన్మానం-37ఏళ్ళ కి ఒకే వేదికపై కలుసుకున్న స్నేహితులు**



**జమ్మికుంట, మే 11 ( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా ఒకచోట 27ఏళ్ళ తరువాత ఒకే వేదికపై ఆప్యాయంగా కలుసుకున్నారు..27సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు..పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాలతో, మెమొంటోస్ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ 27సంవత్సరాల క్రితం పాఠశాల లో బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు... తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి ఇతరుల కు సహాయం చేసే గొప్ప స్థాయిలో నిలబడినందుకు ఆనందంగా ఉందని వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు.. అనంతరం ఇదే బ్యాచ్ నుండి కలెక్టర్ గా ఉద్యోగం చేస్తున్న దొడ్డే ఆంజనేయులు చత్తీస్గఢ్ దుమ్కా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అతనిని చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించి సత్కరించారు. మరో పూర్వ విద్యార్థి ఆర్మీ సోల్జర్ గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# అమ్మ ఎంత గొప్ప పిలుపు

**మాతృ దినోత్సవం సందర్భంగా అమ్మ గురించి గొప్పగా వివరించిన మల్లికార్జున దీక్షిత్**



**జగిత్యాల, మే 11, ప్రజాజ్యోతి:**అమ్మ అనే పిలుపులోనే మాధుర్యం'అ' అనే అక్షరం మన అక్షర మాలలో ప్రథమాక్షరం అ అనే అక్షరం కేవలం నోట్లోంచి రాదు గుండె లోతుల్లోంచి ఒక ప్రవాహంలా వచ్చే అక్షరం. మనకు ఏదయినా దెబ్బతగిలితే అమ్మ అంటాం. తల్లిని మమ్మి అని పిలిచే వాళ్ళు కూడా అమ్మ అనే అంటారు. ఇక 'మ్మ' అనే అక్షరం మనకున్న రెండు పెదవులు కలుసుకునే ముద్దాడు కుంటే పుట్టే అక్షరమే 'మ్మ'. అందుకే అమ్మ మనకు చిన్నప్పుడు లెక్కలేనంత ముద్దులతో మన మొఖాన్ని దేహాన్నిముంచెత్తుతుంది.అమ్మ ఆ మాట అంటున్నప్పుడు వళ్ళంతా ఎంతో పులకరింత కదూ మనం అమ్మ కు ఏమిచ్చినా యివ్వకపోయినా మనం ఎప్పుడు బాగుండాలని నిండు నూరేండ్లు అష్టైశ్వర్యలతో సుఖంగా జీవించాలని కోరుకునే ఏకైక వ్యక్తి ఈ ప్రపంచంలో కేవలం అమ్మ మాత్రమేమనకి ఏ సహాయం కావాలన్నా మొదటగా గుర్తుకొచ్చేది కేవలం అమ్మ మాత్రమే. మన జీవిత ప్రథమాంకంలో మనకు అమ్మ మాత్రమే సర్వస్వం అమ్మ లేనిదే నిమిషమైన గడవనిరోజులవి అమ్మ ఒడి అమ్మ ముద్ద అమ్మ వంట అమ్మ చెప్పిన చదువు అమ్మ చేసిన హితబోధ మన ఇష్టాన్ని తెలుసుకుని ఎంత కష్టమైన మన సంతోషం కోసం తను చేసే పనులు, మనంఅన్నితెలుసుకోవాలని,తప్పుడు మార్గంలో పయనించకూడదని అమ్మ పడే కష్టం,కేవలంమనకోసమే కాకుండా మన పిల్లలకు కూడా తన తన శ్రమని దానం చేసే వ్యక్తి కేవలం అమ్మ మాత్రమేఆడపిల్లగా పుట్టడం అదృష్టమైతే అమ్మ గా మారడానికి తాను పడే కష్టాలు వర్ణణాతీతం అని మనం అనుకుంటాం కాని అమ్మ ఆలా అనుకోదు అవన్నీ తనకి దేవుడు ప్రసాదించిన వరాలుగా భావించి అమ్మ గా మారడంతో తన జన్మ సార్ధకం అనుకునేదే అమ్మలి

# రాంనగర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గంగపుత్ర సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

**ఎన్నికల అధికారిగా సంఘ గౌరవాధ్యక్షులు మాడవేణి నరేష్**

**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని రాంనగర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గంగపుత్ర సంఘం కుల సంఘ ఎన్నికలు శాశ్వత గౌరవాధ్యక్షులు, గంగపుత్ర ఎన్నికల అధికారి మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా సంఘ సభ్యుల సంఖ్య 108 కి చేరింది. నూతన అధ్యక్షులుగా మాడవేణి సురేష్, ఉపాధ్యక్షులుగా గడ్డం అశోక్, ప్రధాన కార్యదర్శిగా దుప్పల రాజు, సహాయ కార్యదర్శిగా తోకల శ్రీనివాస్, కోశాధికారిగా దువ్వాగ లింగయ్య, కోలగానిగా దేశమేని రాజు, రైటర్గా దేశవేణి ప్రసాద్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించారు.



# వంద పడకల ఆసుపత్రితో పాటు నియోజకవర్గ అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధి:**కోరుట్ల నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు. కోరుట్ల పట్టణంలో అసంపూర్తిగా ఉన్న వంద పడకల ఆసుపత్రిలో వైద్య పరికరాలు ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించడంతో పాటు మెట్టుపల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు ధర్మపురి పర్యటనకు వచ్చిన మంత్రిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు. వీటితో పాటు మల్లాపూర్ మండలంలో అంబులెన్సును వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఎడ్ల నవీన్ తదితరులు ఉన్నారు.

# అంగ రంగ వైభవంగా ధన్వంతరి ధనలక్ష్మి కల్యాణం

**-అధిక సంఖ్యలో కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు-అన్ని సౌకర్యాలు కలిపించిన ఆలయ కమిటీ**



**జగిత్యాల, మే 11, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని చింతకుంట ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవముల భాగంగా నాల్గవ రోజు ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీ ధన్వంతరి ధనలక్ష్మి అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవము ను ఘనంగా భక్తుల నడుమ నిర్వహించారు కల్యాణ మహోత్సవం తరువాత విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు తదుపరి అన్నప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఱ% చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్నఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శివడ్ల గట్ట శంకర్మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్.ధర్మకర్త భారతాల రాజసాగర్ఆలయ అర్చకులు చిలుకముక్కునాగరాజుమరియు చిలకముక్కు విష్ణు అధ్యక్షులు పాల్ తెపు శంకర్, ధనుంజయ్, విద్యా సాగర్, గుడిసె వెంకటరాజం తవుటు రాంచంద్రం, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ప్రవీణ్, సింహాద్రి, శ్రీనివాస్, రమేష్, రాచందర్,సూరన్న,రఘునందన్,తదితరులు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత,వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, వోడ్నాల సునీత,దేవి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూరనిపేట శ్రీ లక్ష్మి నరసింహస్వామి జయంతి వేడుకలు


**స్వామి వారికీ వివిధ ఫలాలు రసాలతో మూలవిరట్ కుఅభిషేకం,వేద మంత్రపుష్పములు,చతుర్వేద అవదార్యములు**



**జగిత్యాల (మే 11)ప్రజా జ్యోతి :**
జగిత్యాల పట్టణంలోని పూరనిపేట శ్రీ శివ పంచాయత్ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం రోజున శ్రీ నృసింహ జయంతి సందర్భంగా ఉదయం 4.00 గంటల నుండి వేద పండితులు, పురోహితులు,ఆలయ అర్చకులచే శ్రీ స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త ,కల్పోక్త న్యాసకపూర్వక షోడశఉపచారపూజ,సహస్రనార్ న,పంచోపనిషత్తులతో, మాన్యసూక్తంతో,రుద్రాభిషేకం పూజలు పంచోపనిషత్తులతో శ్రీ స్వామివారికి వివిధ పలాల రసాలతో అభిషేకము,విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సప్త హారతులు,వేద మంత్రపుష్ప ములు, చతుర్వేద అవదార్యములు జరిపారు..ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యాక్రమంలో ఆలయ కమిటీ ,భక్తులు బ్రాహ్మణోత్తములు,వేద పండితులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ పదమే శిఖరం కంటే ఎత్తైనది

**పుల్లూరి/మార విజయలక్ష్మి రచయిత్రి**



**జగిత్యాల, మే 11, ప్రజాజ్యోతి:**
మాతృ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన రచయిత్రి పుల్లూరి విజయలక్ష్మీ అమ్మ గురించి వివరిస్తూఅమ్మ ఓ మరు మల్లియ పువ్వు. ఓ సిరివెన్నెల నవ్వు.అమ్మ ఓ మురిపాల కొమ్మ. మనందరికీ ముద్దులతోనే ముద్దలు పెడుతూ కడుపు నింపేది అమ్మ.అమ్మ మనసు మంచు కంటే చల్లనిదిమరువం కంటే పరిమళమైనది.శిఖరం కంటే తన మనసే ఎత్తైనది. సముద్రం కంటే విశాలమైనది. ఆకాశం కంటే నిర్మలమైనది. అందుకే.. అమ్మంటే ఎవరో కాదు. నీ జీవన గమనానికి మరో బ్రహ్మ... నవ మాసాలు మోయడమే కాకుండా, నరనరాలు తనని పిండి పీల్చి పిప్పి చేసినా... నిన్ను తన గర్భభంలో భరించటమే కాకుండా, నీవున్నంత వరకు నీ కష్టంలోను, సుఖసంతోషాల్లోనుతోడు నీడై ఆసరాయై, నీకో భద్రతయై, అనురాగదేవతయై, నీకెన్ని అవమానాలుజరిగినా,నీ తప్పులను సైతం తన కడుపులో దాచుకుంటూనీ తప్పులన్ని సరిదిద్దుతూ నీకు తొలి గురువై, నిన్ను నింగికే నిచ్చెనలేసేంత ఎదిగేందుకు ఎంతో కృషి చేస్తూ నీ ఆలనలోను, పాలనలోను సర్వం తానై ఉండి నిలుస్తుంది అమ్మ. న్ను ఒక్క క్షణం కూడా వీడకుండా నీకుకంటికి కాపలాగా ఉంటూ, తను ఉన్నన్ని రోజులు నిన్ను రక్షిస్తూ తానే ఓ రక్షణ కవచమై ఉంటూ నీ చుట్టూ కంచెలా ఉంటూ నీ జీవిత పూలతోటకి తానో తోటమాలి అవుతుంది. ఎల్లవేళలా ఆలంబనతో, మురిపెంగా చూస్తూనేనిన్ను తన కంటి పాపల్లే కాపాడుతూ నీ నవ్వులో నవ్వుగా ఉంటూ, నీ ఆటల్లో నీకు తానే ఓ బొమ్మగా మారుతూ నిన్ను అబ్బురపరుస్తుంది. నీకై పరితపిస్తూ నిన్ను ఎదగడానికి తన పంచప్రాణాలన్నీ నీపైనే పెట్టిన, అందరిలో నిన్ను ఓ రాజులా ఊహిస్తు, తన ఆశల, ఆశయాలని నీలోనే చూసుకుంటూ, తన కలలకి ప్రతి రూపంగా నిన్ను నిలపాలని నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి అమ్మ అనే పదానికి ముచ్చట తెస్తుంది. నిస్వార్థానికి చిహ్నంగా నిలిచి అమ్మ ప్రత్యక్ష దైవం అనే నానుడిని నిజం చేస్తుంది. పండు వెన్నెలంత చల్లగా తన హృదిని పరిచి పదిలంగా చూసుకుంటుంది. అమ్మ చేతి స్పర్శలో కోటి వెన్నెలల చల్లదనం. అమ్మ మనకు చేసిన సేవకు తీర్చుము ఏ రుసుము, ఎంతటి రుణము. అమ్మ కు సేవ చేసి తరిద్దాం. అమ్మ మనసు కష్టపడకుండా ఉండి అమ్మ రుణం తీర్చుకుందాం. అమ్మ కంటికి చెమ్మ తగిలేలా నడుచుకోకు. అమ్మ మదిలో రాతిగా నిలిచిపోకు. అమ్మ చేత ఎన్నో సేవలందుకున్న మన మనిషి మాత్రం, అమ్మకు సుస్తీ చేస్తే మనం మాత్రం కుస్తీలు పడటమే కాకుండా మనిషి నైజం, మనీషి నైజం రెండు బహిర్గతమై అమ్మ మనోవేదనకి మనమేకారణ మవడం కడు దుర్లభం.ఇంత మన కొరకు పాటు పడుతున్న అమ్మను ఎప్పుడు కూడా కష్ట పెట్టకుండా కంటికి రెప్పలా కాపాడుకుందాం

